కర్నూలు | నంద్యాల వార్త
16 జూలై 2025 బుధవారం పేజీలు 4

## ప్రభుత్వ ఏడాది పాలనపై.. ప్రజల్లో సంతృప్తి

**: ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన మంచిని వివరించిన మంత్రి టి.జి భరత్**




**కర్నూల్ హాస్పిటల్ జూలై 14 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 24వ వార్డు లక్ష్మీ నగర్లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. ఏడాది కాలంలో మీకు ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగారు. అనంతరం మంత్రితో స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు తమకు అందుతున్నాయని బదులిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలు తమకు వర్తించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వార్డులో పేరుకుపోయిన సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి టి.జి భరత్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఎన్నికల సమయంలో మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ ఇస్తున్నామని, తల్లికి వందనం, అన్నా క్యాంటిన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు వయస్సుని ఉద్దేశించి వైఎస్ఆర్సిపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు వైఎస్ఆర్సిపి నేతలు తప్ప మరెవరు చేయరన్నారు. ఇప్పటికే ప్రజలు వీరికి 11 సీట్లు ఇచ్చారని.. ఇలాంటి వైఖరి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో అవి కూడా దక్కవన్నారు.

## 17 వ తేదీన ఉమ్మడి జిల్లాలో.. ముఖ్యమంత్రి పర్యటన

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూలై 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 17 వ తేదీన ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఉన్న సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లా పర్యటన ఏర్పాట్ల అంశం పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17 వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి ఉదయం 11 గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కి చేరుకుంటారన్నారు... అనంతరం అక్కడ నుండి నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసిన తర్వాత పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారన్నారు... అనంతరం కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసి విజయవాడ విమానాశ్రయానికి వెళ్తారన్నారు.. ఈ మేరకు తాత్కాలిక పర్యటన వివరాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు..ఈ సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో బందోబస్తు కు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అదనపు ఎస్పీ ని ఆదేశించారు... ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని డిఆర్వో, కర్నూలు ఆర్డీఓ, ఓర్వకల్లు తహసీల్దార్ లను ఆదేశించారు... ఎయిర్పోర్ట్ లో సేఫ్ రూమ్, మెడికల్ టీమ్ లను, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. ఫైర్ కి సంబంధించిన వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు...పోలీస్ శాఖ తో కోఆర్డినేట్ చేసుకొని కాన్వాయ్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ డిటిసి ని ఆదేశించారు...టెలికాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ డా.భాస్కర్ రాజు , డిటిసి శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు..

## విపక్షపాత్ర మరచిన.. వైసీపీ..!





- జిల్లాలో ప్రజా సమస్యలపై స్పందించని వైనం
- లెఫ్ట్ పార్టీల ఆందోళనలే అధికం
- వైసీపి పోరాటాలు నామమాత్రమే
- అధికారం లేకున్నా అదే అంతర్గత పోరు
- స్టేట్ కాల్ తప్ప జిల్లా సమస్యలపై మాట్లాడని నాయకులు

**కర్నూలు జిల్లాలో వైఎస్సార్సీపీ స్తబ్దుగా ఉంది... అధికారంలో ఉన్నప్పుడు జోరుగా ధూమ్ ధామ్ చేసిన పార్టీ విపక్ష పార్టీగా విఫలమైందని చెప్పవచ్చు... స్టేట్ కాల్ ప్రోగ్రామ్స్ మినహా జిల్లా సమస్యలపై గళమెత్తడం లేదు... జిల్లాలో శాంతిభద్రతలు సమస్యగా మారాయి... రైతు సమస్యలు.. విద్యార్థుల సమస్యలు ఇలా రకరకాలుగా సమస్యలు ఉన్నా వాటిపై మాట్లాడేందుకు వైఎస్ఆర్సిపి నాయకులకు తీరికలేదు... రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజాసేవ చేయాల్సిందే. అధికారంలో ఉంటే ప్రజా సంక్షేమ పథకాలు అందించాలి. ప్రతిపక్షంలో ఉంటే సంక్షేమ పథకాలు ప్రజలకు అందడంలో కీలకపాత్ర పోషించాలి. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే వరకు అధికార పార్టీని తట్టి లేపాలి. కానీ కర్నూలు జిల్లాలో మాత్రం వైయస్సార్సీపి నాయకులు ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ముందుకు రావడం లేదు. ఇది ప్రజల్లో చెడు అర్థాలకు దారితీస్తోంది.**

**కర్నూలు,జూలై 15,ప్రభాతవార్త :** ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ నాయకుల మధ్య జరుగుతున్న పోరాటాలు చూసి జిల్లా నాయకుల సైతం జంకుతున్నారా.. అనే ప్రశ్న వినిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు వీరు చేసిన అవినీతి అక్రమాలను తవ్వి తీస్తారు అనే భయం ఉందా అని చెలోక్తులు వినిపిస్తున్నాయి. అంతేకాక జంప్ జిలానిలు ఎక్కువగా ఉన్నారని.. వారు త్వరలో అధికార పార్టీలోకి జంప్ కావాలని చూస్తున్నారని... అందుకే ఇప్పుడు ఎలాంటి విమర్శలు చేయడం లేదని చర్చ జరుగుతుంది. ఇంకో విధంగా కూడా చర్చలు జరుగుతున్నాయి. అసలా పార్టీలో వర్గపోరు శృతి మించిందని.. అందుకే నాయకుల మధ్య సఖ్యత లేక ప్రజా సమస్యలపై మాట్లాడ లేకపోతున్నారని అంటున్నారు.
జిల్లాలో చాలా సమస్యలు ఉండిపో యాయి. శాంతి భద్రతల విషయం తీసుకుంటే చాలా సమస్యలు ఉన్నాయి. హత్యలు, కొట్లాటలు దొంగతనాలు పెరిగిపోయాయి. కర్నూలు నగర శివారులలో ఒక వ్యక్తిని చంపి అతని కాలు పట్టుకొని ఊరందరికీ చూపించుకుంటూ తిరిగారు. ఇది శాంతి భద్రతల పరిస్థితికి ఉదాహరణ. అదేవిధంగా షరీన్ నగర్ లో ఒక టీడీపీ నాయకుడిని కిరాతకంగా నరికి చంపారు. అందులో అధికార పార్టీ నేతల హస్తము ఉందని ఆరోపణలు వచ్చాయి. పశ్చిమ ప్రాంతంలోనూ శాంతిభద్రతల సమస్యలు ఉన్నాయి. వీటిపై ప్రతిపక్ష పార్టీ నోరు మెదపకపోవడం గమనార్హం. తల్లికి వందనం లో చాలా సమస్యలు వచ్చాయి. ప్రధానంగా కేంద్రీయ విద్యాల యాలను మ్యాపింగ్ చేయకపోవడంతో కేంద్రీయ విద్యాలయాల విద్యార్థులకు తల్లికి వందనం అందలేదు. మరికొందరికి వేరువేరు కారణాలతో అసలు రాలేదు. కొందరికి సగం మొత్తం వేశారు. రకరకాల కారణాలతో చాలామంది ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఇక కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ విషయానికొస్తే సమస్యలు చెప్పనలవి కాదు. అధికారులు అధికారులు వర్గాలు పెంచుకొని పోరాడారు.. బదిలీలు పై వెళ్లిపోయారు. ఇక అక్కడి మేయర్ బీవై రామయ్య ఏ పార్టీ పక్షాన పని చేస్తున్నాడు అనే ప్రశ్న బహిరంగంగా వినిపిస్తోంది. అందుకు సమాధానం చెప్పే వారు లేరు. ఇక మద్యం దుకాణాలు ఎక్కడెక్కడ ఉన్నాయి. ఏ సమయం వరకు పనిచేస్తున్నాయి. బెల్ట్ షాపుల పరిస్థితి ఏమిటి అనే విషయాల పట్ల వైయస్సార్సీపీకి ఏమాత్రం శ్రద్ధ లేదు. ఇక ఇసుక తరలింపు అక్రమంగా సాగుతూనే ఉంది. ఆ విషయంలో మాట్లాడే ధైర్యం వైసిపి నాయకులకు లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా ఒకటి రెండు కాదు చాలా సమస్యలు ఉన్నప్పటికీ వైఎస్ఆర్సిపి నాయకులు నోరు మెదపడం లేదని విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. కేవలం ఆ పార్టీ రాష్ట్ర శాఖ ఏదైనా అంశంపై ధర్నా చేయమంటే.. ఆందోళన చేయమంటే.. ప్రెస్ మీట్ పెట్టమంటే.. అప్పటికి మాత్రం చేస్తున్నారు. తర్వాత జిల్లా సమస్యల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది జిల్లాలో పార్టీ పరువు తీస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే వైయస్సార్సీపీకి జిల్లాలో ఉన్న అభిమానం తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఏది ఏమైనా వైయస్సార్సీపి నాయకులు జిల్లాలోని సమస్యలపై గళం విప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అది ప్రతిపక్ష పార్టీగా వారి బాధ్యత అని రాజకీయ నాయకులు చెబుతున్నారు.

## డ్రోన్ కెమెరాతో ట్రాఫిక్ పరిశీలన..

**: ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి.**
**: ట్రయల్ రన్ ను పరిశీలించిన..సిఐ**

**కర్నూలు, జూలై 15 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాలతో కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం డ్రోన్ కెమెరాలను వినియోగిస్తు న్నట్లు కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనుషరుద్దీన్ తెలిపారు. ఈ రోజు సాయంత్రం కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ డ్రోన్ కెమెరాతో ట్రయల్ రన్ ను పరిశీలించారు. ట్రాఫిక్ సిఐ గారు మాట్లాడుతూ...నిబంధనలు పాటించని వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామన్నారు. ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తిస్తామన్నారు. ప్రధాన సర్కిళ్లతోపాటు ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంత్రాలలో డ్రోన్ కెమెరాలను వినియోగిస్తామన్నారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, వివిధ కాలనీల్లోని వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ క్రమ బద్ధీక రణపై ప్రధాన దృష్టి సారిస్తున్నామ న్నారు. మైనర్ డ్రైవింగ్‌ను నియంత్రించ డానికి కూడా నిఘా పట్టిష్టం చేశామన్నారు. కర్నూల్ నగరంలోని రాజ్ విహార్, బుధవారపేట, సి.క్యాంప్, గాయత్రి ఎస్టేట్స్, బళ్లారి చౌరస్తా మరియు ఇతర ముఖ్యమైన జంక్షన్లలో ట్రాఫిక్ రద్దీని తొలగించడానికి డ్రోన్ కెమెరా తో ట్రయల్ రన్ నిర్వహించారు.



## అక్రమ రిజిస్ట్రేషన్ లపై.. లోకాయుక్త కొరడా..!

**: ఇద్దరు సబ్ రిజిస్ట్రార్‌ల ఇంక్రిమెంట్లు కట్**
**: లోకాయుక్త తీర్పుతో రిజిస్ట్రేషన్ వర్గాలలో అప్రమత్తత**

**అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తాం.. విచారణలో అధికారులను మేనేజ్ చేస్తాం.. అవసరమైతే పై అధికారులకు వాటాలిస్తాం.. అనే కొందరు సబ్ రిజిస్టర్ లకు లోకాయుక్త తీర్పు భయం కలిగిస్తుంది. తాజాగా రెండు అక్రమ రిజిస్ట్రేషన్లకు సంబంధించి లోకాయుక్త మంగళవారం ఇచ్చిన తీర్పులో సదరు సబ్ రిజిస్ట్రార్ లకు ఇంక్రిమెంట్లు కట్ చేయాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సిఫార్సు చేసింది. ఈ విషయం ఉమ్మడి కర్నూలు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి తీర్పులు రిజిస్ట్రేషన్ శాఖ బాధితులకు ఊరటగా మారింది.**

**కర్నూలు, జూలై 15,ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ శాఖ సబ్ రిజిస్ట్రార్ లు చేసిన అక్రమ.. డబుల్.. తప్పుడు.. రిజిస్ట్రేషన్ బాధితులు సైతం లోకాయుక్తను ఆశ్రయించే పనుల్లో ఉన్నారు. కర్నూలులో అక్రమ భూరిజిస్ట్రేషన్లకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్ పై క్రమశిక్షణా చర్యలకు ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త జస్టిస్ పి.రజని సిఫార్సు చేశారు. కర్నూలు, బంగారుపేటలోని రాక్ వుడ్ మెమోరియల్ హైస్కూలుకు చెందిన ఆస్తుల కస్టోడియన్ బి. పి. జాన్ అప్పటి కల్లూరు సబ్ రిజిస్ట్రార్, ప్రస్తుత అనంతపురం జిల్లా, గుత్తి సబ్ రిజిస్ట్రార్. ఎస్. మహబూబ్ అలీపై లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదు మేరకు ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ విచారణ చేపట్టింది. నిషేధిత ఆస్తుల రిజిస్ట్రేషన్లలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరిగిందని ఫిర్యాది ఆరోపించారు. సదరు ఎస్.మహబూబ్ అలీ నిషేధిత ఆస్థుల రిజిస్టర్లను పరిశీలించకుండా పత్రాలను నమోదు చేయటం, 136 పత్రాలకు తక్కువ నిలువ కట్టడం వలన ప్రభుత్వ ఆదాయానికి రూ.53,01,796/లు నష్టం వాటిల్లిందనే ఆరోపణలపై రెగ్యులర్ ఎంక్వయిరీ అథారిటీ మరియు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సమగ్ర విచారణ చేపట్టారు. ఆ మేరకు సదరు సబ్ రిజిస్ట్రార్ ఎస్. మహబూబ్ అలీ మార్కెట్ విలువ మార్గదర్శకాలను ఉల్లంఘించారని నిర్ధారించారు. దీంతో ఆయనకు సంబంధించిన ఐదు ఇంక్రిమెంట్లను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.
కర్నూలు జిల్లా, కర్నూలు రూరల్ మండలం, బి. తాండ్రపాడు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.16 /201 లోగల ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడంపై కర్నూలు నివాసి అయిన వి.మురళీధర రెడ్డి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త సంస్థ నందు ఫిర్యాదు దాఖలు చేశారు. కర్నూలులోని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్, ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ గా పని చేసిన ఎం.హాజీమియా చట్టవిరు ద్ధంగా బహుళ పత్రాల కింద రిజిస్ట్రేషన్ చేశారని ఫిర్యాదిదారుడు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త సదరు ఫిర్యాదులో గల ఆరోపణలను పరిగణనలోకి తీసుకొని, విచారించి జారీ చేసిన నోటీసుల తర్వాత, కర్నూలులోని రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ వివరణాత్మక విచారణ నిర్వహించి నివేదికను సమర్పిం చారు. అధికారులు సదరు నివేధిక ప్రకారం బాధ్యుడి వివరణ నమ్మశక్యంగా లేదని తేల్చారు. దీంతో సదరు హాజీ మియాకు రెండు సంవత్స రాల వార్షిక గ్రేడు ఇంక్రిమెంట్లు నిలిపివేస్తూ జరిమానా విధించటం జరిగింది. ఇలాంటి తీర్పులు అధికారుల పనితీరును క్రమ పద్ధతిలో ఉంచుతాయని అభిప్రా యపడుతున్నారు. ఏది ఏమైనా లోకాయుక్త తీర్పుతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని కొందరు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసే విషయంలో జాగ్రత్త పడుతున్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే బుడ్డా

**- చెన్నై గేట్లు ఎత్తి రాయలసీమకు సాగు,మద్రాసు త్రాగు నీరు విడుదల**

**వెలుగోడు, జూలై15,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అంధ్రప్రదేశ్‌లోని అన్ని జలాశయాన్ని అభివృద్ధి చేసి పూర్తి సామర్థ్యంలోని నీటిని ఉపయోగించుకోనే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తూన్నారని అళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అకిలప్రియ అన్నారు. మంగళవారం వెలుగోడు తెలుగుగంగ జలాశయా అంతర్భాగమైన చెన్నై ప్రధాన కాలువ గేట్ల ద్వారా నీటి విడుదల కార్యక్రమానికి వారు హాజరైయ్యారు. ఈసందర్భంగా గంగమ్మకు జలహారతితో పాటు చీర సారా సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బుడ్డా, భూమా గేట్లు ఎత్తి 5000 క్యూపెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి , భూమా అకిలప్రియలు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సంక్షేమం గాలికి వదిలేసిందన్నారు. జలాశయాల అభివృద్ధి యందు నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. తెలుగు దేశం పార్టీ స్థాపించి ముఖ్యమంత్రి అయిన వెంటనే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్ కలిసి తెలుగు గంగ జలాశయాన్ని ఏర్పాటు చేసి రాయలసీమను రతనాల సీమ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. అలాగే తెలుగుగంగ జలాశయంలో నమూనాలోలేని ఎన్నార్ తూమును తన తండ్రి బుడ్డా వెంగళ్‌రెడ్డి పట్టుబడి ఏర్పాటు చేసి గుంతకందాల, అబ్దుల్లాపురం గ్రామల భూములకు సాగు అందించడం జరిగిందన్నారు. రైతుల శ్రేయసు కోసం ఎల్లప్పుడు బుడ్డా కుటుంబ ముందు ఉంటుందన్నారు. తెలుగుగంగ జలాశయం క్రింద ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు పారెవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. తెలుగు గంగ జలాశయంలో 868.436 అడుగులకు 16.32 టీఎంసీ సామర్థ్యం గలదన్నారు. బానకచెర్ల హెడ్ రెగ్యులేటర్ నుండి జలాశయంలోని 13500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో ప్రస్తుతం జలాశయంలో 857.57 అడుగులకు గాను 11.742 టీఎంసీ నీరు నిల్వ ఉందన్నారు. జలాశయంలో నుంచి వెలుగోడు, అత్మకూరు త్రాగునీరు క్రింద 20 కూ ్యసెక్కుల, చెన్నై ప్రధాన కాలువ గేట్ల ద్వారా 5000 క్యూసెక్కుల నీరు రాయలసీమ రైతులకు సాగు,చెన్నై వాసులకు త్రాగునీటి కింద విడుదల చేయడం జరిగిందన్నారు. కావున రైతులకు నీటి ఉపయోగం మేరకు వాడుకొని వృదా చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, బన్నూరు రామలింగారెడ్డి, మండ్ల శంకర్‌రెడ్డి, శీలం వీరభద్రుడు, డాక్టర్ జాకీర్ హుసేన్, అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, మోత్కురు సూధాకర్‌రెడ్డి, రామానాయుడు, నీటి సంఘాల అధ్యక్షులు, కమీటీ సభ్యులు, బండి అత్మకూరు, మహానంది, అళ్ళగడ్డ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ సీఈ ప్రతాప్, ఈఈ శివశంకర్‌రెడ్డి, జవహర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, డీఈలు నవజీవన్ రెడ్డి, భార్గవి, వెంకటేశ్వర్లు, ఏఈలు ఇలియాస్ బాషా, ఉదయ్ కుమార్‌రెడ్డి, శరబారెడ్డి, శివనాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఖాకీ బట్టలు.. ఖద్దరు పనులు..!



**జనం కోసం.. బతికే ఏకైక వ్యవస్థ పోలీసు... ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్దపడి.. త్యాగాల కోసమే పుట్టిన వ్యవస్థ పోలీసు..! దేశ సరిహద్దులలో ఎండనక, వాననక, చలిని లెక్క చేయకుండా మనల్ని కావాడే వాళ్లు సైనికులు. మరి మన సమాజంలో చుట్టూ వున్న శక్తులను నుంచి కాపాడేదే.. పోలీసు వ్యవస్థ. ఆ వ్యవస్థ వుందనే నమ్మకం, ధైర్యంతోనే మనం నిశ్చింతగా బతుకుతున్నాం. పోలీసులే లేకుంటే ఒక క్షణం కూడా గడవదు. సమాజ భద్రత సాగదు. సమాజంలో మంచి వుంటుంది. చెడు వుంటుంది. చెడు మీద మనం విజయం సాధించాలంటే కూడా మనకు పోలీసు అవసరం. పోలీసు వృత్తి అంటే అంత సామాన్యమైనది. తెగింపుతో కూడున్నది. ప్రజల ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డు పెట్టేది. అలాంటి వ్యవస్థ ఇప్పుడు రాజకీయ పార్టీల చేతుల్లో నలిగిపోతోంది. రాజకీయ పెత్తనంతో ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. నిజం చెప్పాలంటే పోలీసు వ్యవస్థ నిస్సహాయ స్థితికి చేరుకుంటోంది. నిష్పక్షపాతంగా పని చేయలేకపోతోంది.**

- రాజకీయ పార్టీల మధ్య నలుగుతున్న పోలీసు..?
- కార్యకర్త స్థాయి నుంచి నాయకుల దాకా పోలీసులను బెదిరిపులు
- ఎదురు చెప్పలేక, నాయకులు చెప్పింది వినలేక నరకయాతన..
- నిజాయితీగా పని చేస్తే ఇంటికే..!?
- ఖాకీలో పవర్ లేకుండా చేస్తున్నారు.

**కర్నూలు ప్రతినిధి, ప్రభాతవార్త :**

పోలీసు వ్యవస్థపై రాజకీయ పెత్తనం పెరిగిపోయింది. రాజకీయ నాయకులు, ముఖ్యంగా పాలకుల గుప్పిట్లో పని చేయాల్సి వస్తోంది. గతంలో రాజకీయ వ్యవస్థ పోలీసు యంత్రాంగంలో జోక్యం చేసుకునే వారు కాదు. కానీ ఇప్పుడు ప్రతి పోలీసు స్టేషనులో అధికారులుగా ఎవరుం డాలని నాయకులే నిర్దేశిస్తున్నారు. సంబంధిత నియోజకవర్గాలలో పాలక పక్షం ఎమ్మెల్యే చెప్పిన వారికే పోస్టింగులు ఇస్తున్నారు. ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండా పోలీసులు స్టేషన్ లకు ట్రాన్స్ఫర్ కాలేకపోతున్నారు. ఎమ్మెల్యేల విల్లింగ్ లెటర్లు లేకుండా పోస్టిం గులు అందుకోలేక పోతున్నారు. దాంతో లా అండ్ ఆర్డర్ పోలీసుల చేతిలో కాకుండా నాయకుల చేతుల్లోకి పోతోంది. సహజంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా, అందులో ముఖ్యంగా పోలీసు ఉన్నతాధికారుల ట్రాన్స్ ఫర్లు యదాలాపంగా జరిగిపోవాలి. కానీ ట్రాన్స్ ఫర్ల సమయంలో ఫలానా పోలీసు అధికారి మాకు వద్దని ఎమ్మెల్యేలు తెగేసి చెబుతున్నారు. పోలీసు వ్యవస్థను అచేతనావస్థలోకి నెట్టేస్తున్నారు. రాజకీయాలు రంగు మారడమే కాదు, రకరకాల విన్యాసాలు కూడా చేస్తోంది. రాజకీయ ప్రత్యర్థులను శత్రువులుగా చూస్తోంది. అది ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేదు. అన్ని పార్టీలు అదే వైఖరిని అనుసరిస్తున్నాయి.. అనుభ విస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఎంత మాత్రం మంచిది కాదు. గతంలో ప్రత్యర్థులు అంటే రాజకీయంగా, సిద్ధాంత పరంగా విభేదాలు వుండేవి. కానీ కక్ష పూరిత రాజకీయాలకు తావుండేది కాదు. పాలక పక్షం, ప్రతి పక్షం పరస్పరం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రయత్నించేవి. నిజం చెప్పాలంటే ఇప్పటి రాజకీయాలు సమాజ ప్రయోజనాల కంటే నాయకుల ప్రయోజ నాలు, పార్టీల ప్రయోజనాల కోసమే పాకులాడుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. దాంతో రాజకీయ కక్షలు పెరిగిపోతు న్నాయి. ఆధిపత్య రాజకీయాలు చెలరేగిపోతున్నాయి. ఒకప్పుడు ఆధిపత్య రాజకీయాలలో నాయకుల అనుచరులు మీద ఎక్కువగా ఆధారపడుతూ వుండేవారు. కాలం మారింది. నాయకులలో మరింత స్వార్థం పెరిగింది. అనుచరులు బాగు పడడం అనేది నాయకులకు ఇష్టం లేకుండా పోయింది. నాయకులను సొంత పనులకు వాడుకొని, వారిని పోషించడం కన్నా, పోలీసు వ్యవస్థను వినియోగించుకోవడం మేలు అనే నిర్ణయానికి వచ్చారు. పోలీసు వ్యవస్థను చెప్పు చేతుల్లో పెటుకొని రాజకీయాలు సాగిస్తున్నారు. ఇది నిజంగా పోలీసు వ్యవస్థకు...

• వివరాలు 2లో

## ఎల్ఎల్‌సీకి జలహారతి..!



**హాలహర్వి, జూలై15, ప్రభాతవార్త;** తుంగభద్ర జలాశయం నుంచి ఎల్ఎల్సీ కాలువకు విడుదల చేసిన నీరు ఆంధ్ర సరిహద్దుకు చేరుకోవడంతో మంగళవారం బాపురం సెక్షన్ పరిధిలో ఎల్ఎల్సీ ఎస్డీఓ హుసేన్‌బాషా, డీఈ షఫీవుల్లా కాలువలో జలహారతి చేసి గంగ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర జలాశయం నుంచి ఎల్ఎల్సీ కాలువకు ఆంధ్ర నీటి వాటా 500 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం డ్యాంలో 80 టీఎంసీల నీరు నిల్వ ఉందని వారు తెలిపారు. నీరు జలచౌర్యం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయకట్టు రైతులకు సాగునీరు, తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నవ్యాపరస్తుల సుంకంను రద్దు చేయాలి.. - ఏఐటియుసి

**- సిపిఐ,ఏఐటియుసిల ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఆందోళన.. - అధిక సుంకాలపై ఆందోళన బాట పట్టిన చిన్నవ్యాపరస్తులు..**




**వెల్దుర్తి, జులై15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో మంగళవారం సిపిఐ,ఏఐటియుసి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చిన్నవ్యాపరస్తులు అధిక సుంకాలపై ఆందోళన బాట పట్టారు.చిన్నవ్యాపరస్తుల సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు రామాంజనేయులు,అనిల్‌ల ఆధ్వర్యంలో తోపుడుబండ్లు, చికెన్ దుకాణదారులు,చిరు వ్యాపారులు, కూరగాయల వా ్యపారులు పాతబస్టాండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఎంపిడిఓ కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళన చేశారు.కారా ్యలయం ఆవరణలో వారి వాహనాలను నిలిపివేశారు.ఈ సందర్బంగా సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ,ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి మాట్లాడుతూ గ్రామపంచాయతీ వేలంపాటదారులు చిరువ్యాపారుల నుంచి వసూలు చేస్తున్న అధిక సుంకంను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.పోటీలకు పోయి వేలంపాట దక్కించుకున్న పాటదారులు అధికంగా సుంకాలు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు.సంతమార్కెట్‌లో ఆదివారం వచ్చిన కూరగాయల వ్యాపారులకు, చిరువ్యాపారులకు వసతులు కల్పించడంలో వేలంపాటదారులు విఫలమయ్యారన్నారు. త్రాగునీరు, వీధిదీపాలు ఏర్పాటుచేయడం లేదన్నారు. తాము చెప్పిన విధంగా సుంకం చెల్లించాల్సిందేనని మహిళల పట్ల దురుసుగా వ్యవహారిస్తున్నారన్నారు. దాడులు చేస్తూ సుంక ం వసూలు చేస్తున్నారన్నారు. ఇకనైనా అధికారులు కల్పించుకొని చిరు వ్యాపారులకు న్యాయం జరిగేలా చూడాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.అనంతరం ఎంపిడిఓ సుహాసినమ్మకు వారు వినతిపత్రం అందించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపిడిఓ ఇఓఆర్డీ రవి కిశోర్‌కు సూచించగా ఆయన వారితో మాట్లాడుతూ గ్రామపంచాయతీ వేలంపాట కాంట్రాక్టుదారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సిపిఐ మండల నాయకులు శివ, చిన్న మాదులు, చిరువ్యాపారసు _లు సూరి, బాష, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఖాకీ బట్టలు.. ఖద్దరు పనులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తీరని అన్యాయం జరుగుతున్నట్లే లెక్క. నిష్పాక్షికంగా పని చేయాల్సిన పోలీసు వ్యవస్థపై రాజకీయ పెత్తనం మరీ మితిమీరి పోవడంతో వ్యవస్థ నలిగిపోతోంది. ఏ పోలీసు అధికారి అన్యాయానికి గురైన వారిని ఇబ్బందులకు గురి చేయాలని అనుకోరు. వాళ్ళ మనుషులే వారిలోనూ మానవత్వం వుంటుంది. ఖాకీ దుస్తులు వేసుకున్నంత మాత్రాన వారిది కరుకు గుండె కాదు. పోలీసులంటేనే సమాజ రక్షకులు. ఆ విషయం ప్రతి పోలీసుకు తెలుసు. కానీ రాజకీయ వ్యవస్థ వారి చేతులు కట్టేస్తుంది. పార్టీల స్వలాభానికి వినియోగించుకుంటున్నారు. రాజకీయ పార్టీలు చెప్పినట్లు వినకపోతే పరిస్థితులు ఎలా వుంటాయన్నది కూడా వాళ్లకు తెలుసు. అందుకే విధిలేని పరిస్థితులలో మనసు చంపుకొని పని చేస్తున్న పోలీసులు కొన్ని వేల మంది వున్నారు. పాలకుల ఎవరైనా సరే వారు చెప్పింది వినాలి. అది రూల్ . ఆ రూల్స్ పోలీసులు అతిక్రమించలేరు. దాంతో రాజకీయాల మూలంగా ఖాకీలు ఎంతో నష్టపోతున్నారు. ఉన్నత విద్య చదువుకొని, పోటీ పరీక్షలు రాసి, ఎన్నో సంక్లిష్టమైన దేహ దారుఢ్య, శిక్షణలు పూర్తి చేసుకొని ఉద్యోగాలకు వస్తారు. సమాజాన్ని ఏదో చేయాలని కలలుగంటారు. కానీ కుర్చీలో కూర్చున్న రోజే తన చేతులతో అన్యాయం వైపు మొగ్గు చూపేలా నాయకుల జోక్యం, ఒత్తిడి మొదలౌతుంది. అప్పుడు వారు పడే వేధన, అనుభవించే ఆవేదన వాళ్లకు మాత్రమే తెలుసు. అయినా ఖద్దరు సమస్యలను తమ భుజాన వేసుకోవాల్సిన అవసరం ఖాకీలకు లేదు. అయినా పాలనా పరంగా అనుసరించక తప్పదు. అందుకే ఖద్దరు కక్షలకు పోలీసులు బలి అవుతున్నారు. రాజకీయ పార్టీల ఆధిపత్యం మధ్య పోలీసులు నలిగిపోతున్నారు. ఇది ఒక్క జిల్లా లోనే కాదు రాష్ట్రా వ్యాప్తంగా జరుగుతోంది. ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ పోలీసుల చేత తప్పులు చేయిస్తోంది. ఎదురు చెప్పలేక, నాయకులు చెప్పింది వినలేక నరకయాతన పడుతున్నారు. సమాజం దృష్టిలో ఇప్పటికీ గౌరవాన్ని సగౌరవంగా పొందలేకపోతున్నారు. అలాంటి రాజకీయాల వల్ల సామాన్యులు న్యాయానికి దూరమోతున్నారు. పోలీసులను నాయకులే విలన్లను చేస్తున్నారు. సినిమాలలో ఒకప్పుడు పోలీసులను హీరోలుగా చూపించే వారు. పోలీసు స్టోరీలతో సినిమాలు నిర్మాణం చేసే వారు. ఇప్పుడు తప్పు చేసే వారే పోలీసుల మీద పెత్తనం చేసే పరిస్థితులు సృష్టిస్తున్నారు. ఇప్పుడు నిజాయితీగా పని చేస్తే ఇంటికి పంపేస్తున్నారు. ఉద్యోగాలు పీకేస్తున్నారు.. ఖాకీలో పవర్ లేకుండా చేస్తున్నారు.

# తల్లికి వందనం సమస్యపై ఎంపీడీవో మరియు ఎం ఈ ఓ కు వినతి పత్రం అందించిన తల్లిదండ్రులు



**హుళగుంద , జూలై15, ప్రభాతవార్త;** హుళగుంద మండల నందు రైట్ టు ఎడ్యుకేషన్ ఇందులో అప్లై చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఫ్రీ సీట్ రావడం జరిగింది తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విద్యార్థులకు తల్లికి వందనం అమౌంట్ పడలేదని మరియు ఆర్ టి ఈ ఫ్రీ సీట్ రావాలని ఎవరు కూడా అడగలేదని అయినా కొన్ని విద్యా సంస్థలు ఆన్లైన్లో ఎక్కించి తల్లికి వందనం రాకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉంటే ఒకరికి ఆర్టిఇ ఫ్రీ సీట్ వచ్చింది కానీ మిగతా ఇద్దరు పిల్లలకు కూడా ఆర్టీ ఇ ఫ్రీ సీట్ లో ఉందని ఆన్లైన్లో చూపిస్తుంది అని విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సీటు వచ్చింది ఒకరికి అయితే రేషన్ కార్డు లో ఎంతమంది ఉంటే అంతమందికి ఆర్ టి ఈ ఫ్రీ సీట్ ఆన్లైన్లో చూపిస్తుంది ఈ సమస్యకు పరిష్కారం చూపనాలని ఎంపీడీవో ఎంఈఓ కోరడం జరిగిందన్నారు ఆర్ టి ఈ ఫ్రీ సీటు వచ్చిన విద్యార్థులకు ప్రైవేట్ స్కూల్ యజమానులు ఫీజులు వసూలు చేస్తున్నారు స్కూల్ యాజమాన్యాలకు అడిగితే మాకు అమౌంట్ పడలేదని మీరే కట్టాలని వాదించి మరీ ఫీజులు వసూలు చేస్తున్నారు అయినా సరే ముగ్గురు పిల్లలు ఒక్కరికి ఫ్రీ సీట్ వచ్చిందిలే మిగతా ఇద్దరు పిల్లలకు తల్లికి వందనాలు అమౌంట్ పడుతుందని అనుకుంటే వాళ్ల పేర్లు కూడా ఆర్టీఈ అని ఆన్లైన్లో చూపిస్తుంది ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్న సీటు మాత్రం ఒకరికి వచ్చింది మిగతా ఇద్దరు పిల్లలు కూడా అలాగే చూపిస్తుంది ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

# వైసిపి ఎంపీపీ కోడలు మృతి ..



**నందవరం, జూలై 15, ప్రభాతవార్త:** నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన ఎంపీపీ గొల్ల లక్ష్మీదేవి అమ్మ కోడలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి సతీమణి శ్రీమతి గొల్ల ఆనందమ్మ (46) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు తుది శ్వాస విడిచారు.. మీ విషయం తెలుసుకున్న ముగతి గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి.. వివిధ పార్టీ నాయకులు, మండల అధికారులు ఆమె పార్థమ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు సాధ్యం..

**: టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య : తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి శేషగిరి**



**హుళగుంద , జూలై15, ప్రభాతవార్త;** కుటుంబ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యమవుతుందని టిడిపి మండల కన్వర్ డాక్టర్ తిప్పయ్య తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చెన్నకేశవరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన హోళగుంద లోని పలు కాలనిలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి, మాజీ మండల కన్వీనర్ కోనేరు దుర్గయ్య, టిడిపి పట్టణ కన్వీనర్ కే మల్లికార్జున తదితర నాయకుల ఆధ్వర్యంలో హుళగుంద మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీ, బుడగ జంగాల కాలనీ, బుడబుక్కల కాలనీలలో పసుపు ప్రభజనమై కొనసాగిన ప్రతిష్టిత "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం దేశంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నడూ లేని విధంగా, దేశంలోని ఏ రాష్ట్రం కూడా అమలు చేయని సంక్షేమ ప్రతిఫలాలను ప్రజలకు నేరుగా అందించే సంకల్పంతో దేశ దిశ, దశను సూచించగల బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు ప్రజల గుండెచప్పుడు మాన్య ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సువర్ణ పాలనలో దిగ్విజయంగా ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వాడవాడలా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఒక ఉద్యమంగా కూటమి ప్రభుత్వపు సంక్షేమ సాధికారతను ప్రజలకు వివరిస్తూ, ప్రజల సాధక బాధకాలను ఆలకిస్తూ గడపగడపకు ప్రభుత్వ పాలనను చేరవేయడం జరుగుతుందన్నారు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టడమే కాక మన రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చి వేసిందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఏమాత్రం సడలకుండా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలుతోపాటు మన రాష్ట్రాన్ని సంక్షేమ రాష్ట్రంగా పునర్ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రతిక్షణం కూడా పరితపిస్తోందన్నారు దానికి తోడుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి టిడిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు ప్రతి ఒక్కరు కూడా ఈ సంక్షేమ శకానికి తోడుగా సాయుధులై నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో టీ పి ఆర్ ట్రస్ట్ చైర్మన్ మృతి



**చిప్పగిరి, జూలై, 15, ప్రభాతవార్త :** మంగళవారం గుండెపోటుతో టి పి ఆర్ ట్రస్ట్ చైర్మన్ తలారి పరుశురాముడు మృతి చెందాడు. వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితిలో వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలని చాలా సంవత్సరాల నుండి పోరాటాలు చేసినట్టు తెలిపారు. అలాగే మండల కేంద్రమైన చిప్పగిరిలో సచివాలయ నిర్మాణానికి, వ్యవసాయ కార్యాలయానికి, స్థల దాత, అనంతపురం జిల్లాలో కసాపురం వద్ద శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం, తదితర ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు ట్రస్టు ఆధ్వర్యంలో సేవలు చేస్తూ, ఆకస్మిక మృతి చెందడం బాధాకరమని చిప్పగిరి మండల ప్రజలు, గుంతకల్లు మండల ప్రజలు, అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు సంతాపం వ్యక్తం చేస్తూ సానుభూతిని కూడా తెలియజేస్తున్నట్లు తెలిపారు. వాల్మీకి జాతి కోసం ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ నేడు తుది శ్వాస విడిచిన మన వాల్మీకి ముద్దుబిడ్డ గుంతకల్ తలారి పరశురాముడు భౌతిక గాయాన్నీ రేపు ఉదయం 11:30 కు అంత్య క్రియలు చేస్తున్నట్లు బంధువులు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం మద్యపానం నిషేధం.. ఎస్సై



**నందవరం, జూలై 15, ప్రభాతవార్త:** జనావాసాల మధ్య, పాఠశాలల దగ్గర ధూమపానం, మద్యపానం, గుట్కా లు అమ్మకూడదని నందవరం ఎస్సై కేశవ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో ఉన్న కిరాణా కొట్టు దుకాణాలను తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా దుకాణాలలో ధూమపానం గుట్కా పట్టుబడిన దుకాణదారులకు సుమారు పదిమందికి 500 చొప్పున జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో సిగరెట్ బీడీ గుట్కా కాల్చకూడదని దానివల్ల దాన్ని సేవించే వారి కంటే ఆ పరిసరాల్లో ఉండే వేరొకరు పొగ పీల్చడం ద్వారా అనారోగ్యన భారీ పడిన అవకాశం ఉందన్నారు. అందుకే బీడీ సిగరెట్ సేవించేవారు బహిరంగ ప్రదేశాల్లో సేవించకూడదన్నారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో దూమాపానం, మద్య పానం, చేస్తే వారిపై జరిమానా తో పాటు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.. నాగలదిన్నే చెక్పోస్ట్ నందు వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ పై వచ్చే వారిని నిలిపి హెల్మెట్ యొక్క ఉపయోగాలను వివరించారు. రహదారి నియమాలు రోడ్ ప్రమాదాలు గురించి, సైబర్ నేరాల గురించి, అవగాహన కల్పించారు. రహదారి నియమాలను పాటించని 14 మందికి 2590/ రూపాయలు జరిమానా విధించామన్నారు.

# రైతులకు కందులు పంపిణీ

**- కందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**మద్దికెర, జూలై15, ప్రభాతవార్త;** మద్దికెరలోని రైతుసేవా కేంద్రంలో మంగళవారం రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన కందులను పంపిణీ చేసినట్లు జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, గూడూరు ధనుంజయుడు, ఏఓ రవి రైతులకు పంపిణీ చేశారు. కందులు కావాల్సిన రైతులు ఆధార్‌కార్డుతో రైతుసేవా కేంద్రానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బందారు సుహాసిని, బురుజుల విజయుడు, మల్లికార్జున, ఏఈఓ భోజరాజు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులు త్వరలో చేపడుతాం..!

**: ఇరిగేషన్ ఈ ఈ వెంకటరమణ**



**చిప్పగిరి, జూలై, 15, ప్రభాతవార్త:** ఆలూరు బ్రాంచ్ కాలువ పరిధిలో, చిప్పగిరి వద్ద వంతెన (బ్రిడ్జి) కూలి ప్రమాదకరంగా ఉన్న విషయం తెలుసుకున్న ఈ ఈ వెంకటరమణ మంగళవారం కూలడానికి సిద్ధంగా ఉన్న బ్రిడ్జిని పరిశీలించి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బ్రిడ్జిప్రమాదకరంగా ఉన్న విషయం తెలుసుకున్న ఆయన, డి ఇ చంద్రశేఖర్, జే ఇ శ్రీధర్ తో కలిసి పరిశీలన చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్కు వెంటనే నివేదిక పంపి పనులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్ పరిధిలో 22 పనులకు, కోటి 76 లక్షలు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వాటిని కూడా పరిశీలన చేసినట్లు పేర్కొన్నారు. కాలువకు సాగునీరు వచ్చే లోపల పనులను పూర్తి చేస్తామని తెలిపారు

# రైతు బజార్లో సెల్ ఫోన్ల దొంగతనాలు



**కర్నూలు అర్బన్ , జులై 15, ప్రభాతవార్త :** కర్నూలు సి క్యాంపు రైతు బజార్లో సెల్ ఫోన్ల దొంగతనాలు తరచుగా జరుగుతూ ఉన్నాయి. జనాలని రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల దొంగలు చేతివాటం చూపించడం కొన్నిచోట్ల సీసీ కెమెరాలు లేకపోవడం తో దొంగలకు అదృష్టంగా మారింది. ఉదయం పూట ఆఫీసులకు బయలుదేరాలని హడావిడిగా కూరగాయలు కొనేందుకు వచ్చే వినియోగదారులు హడావిడిగా కూరగాయలు కొనుక్కొని వెళ్దామని వస్తుంటారు. అయితే ఇదే అదునుగా దొంగలు తాము కూడా కూరగాయలు కొంటున్నట్లు నటిస్తూ జనాలు రద్దీగా ఉన్న దగ్గర సెల్ ఫోన్లు వగైరా కొట్టేయడం పరిపాటిగా కేసులు నమోదు అవుతున్నాయి. మంగళవారం ఇద్దరు వినియోగదారులు బెస్త ఏకాంబర మూర్తి, వీశివీ తి77 సుమారు 22 వేల పైన, అలాగే కృష్ణానగర్ కు చెందిన రాఘవేంద్ర శర్మ అనే వినియోగదారుని సెల్లు ఫోన్ కూడా పోయిందని తెలిపారు. వారు వెంటనే ఆఫీసు రూమ్ లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ఒక వ్యక్తి టోపీ పెట్టుకుని వచ్చినట్లు ఇంకొక వ్యక్తి పక్కన ఉండి పైన ఉన్న జేబులో నుంచి సెల్ ఫోన్ దొంగిలించినట్లు సిసి ఫుటేజ్ లో కనబడుతుందనీ బాధితులు తెలిపారు. ఇద్దరు దొంగలు తాము కూడా కూరగాయలు కొనేందుకు వచ్చి నట్టు వచ్చి సెల్ఫోన్ దొంగిలించిన వెంటనే అక్కడ్నుంచి పరారం కావడం సీసీ ఫుటేజ్ లో కనిపించిందని, వాళ్లు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇలా సెల్ఫోన్లు తరచుగా పోతున్న మరి సిసి కెమెరాలను కొన్నిచోట్ల బిగించకపోవడం కారణం ఏంటో తెలియడం లేదు ఒక సెల్ ఫోన్ దొంగతనం చేసినట్లు సిసి ఫుటేజ్ లో కనిపించిన ఇంకొకటి సీసీ ఫుటేజ్ లో కనిపియ్యకపోవడం అక్కడ సీసీ కెమెరాలు లేకపోవడం ప్రధాన కారణం మరి దొంగలను పట్టుకోవాలన్న, వీటిని అరికట్టాలన్న సిసి కెమెరాలు అన్ని చోట్ల ఉంటే సమస్యను తొందరగా చేదించవచ్చని వినియోగదారులు కోరుతున్నారు.

# వైభవంగా కౌడే పీర్ల వేడుకలు !

**: కల్లుకుంట మేకడోనా నౌలేకల్ గ్రామాల్లో కొలువైన పీర్ల దేవుళ్ళు : భారీగా హాజరైన భక్తులు..**



**పెద్దకడబూరు , జూలై 15, ప్రభాతవార్త :** పెద్దకడబూరు మండల పరిధిలో కల్లుకుంట,మేకడోణ, నౌలేకల్, గ్రామాల్లో కొలువైన కౌడే పీర్ల వేడుకలు మంగళవారం ఆయా గ్రామాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు గ్రామాల్లో కొలువైన కౌడే పీర్ల దేవుళ్ల భక్తులచే విశేష పూజలను అందుకున్నాయి కల్లుకుంట గ్రామంలో కాశీం సాబ్ తాత, తిక్కతాతలు గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి భక్తుల ఇళ్లను సందర్శించి భక్తులచే పూజలను అందుకున్నారు. కాశీం సాబ్ తాత, తిక్క తాతలు కొలిచే భక్తుల కోర్కెలను తీర్చే మహిమాన్వితులుగా వెలుగొందు తున్నారు సాయంత్రం ఆయా గ్రామాల్లో కొలువైన కౌడే పీర్లను భక్తులు పుర వీధుల గుండా తీసుకెళ్లారు తమ అభిమాన దేవుళ్లను చూడడానికి భక్తుల పోటెత్తారు ఈ సందర్భంగా కౌడే పీర్ల ముందు యువత చేసిన తస్కుండు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. కౌడే పీర్ల ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కుల మతాలకు అతీతంగా భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు ఆయా పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న నాలుగు సీనియర్ అసిస్టెంట్లను వెంటనే నియమించండి,



**కర్నూల్ హాస్పిటల్, జూలై15, ప్రభాతవార్త:** కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు ప్రతిరోజు పేషంట్లతో కిటకిటలాడుతూ ఉంటుంది పరిపాలన విభాగంలో సీట్లు ఖాళీగా ఉండటం వల్ల పరిపాలన సజావుగా సాగడం లేదు, దీనివల్ల పేషంట్లకు మరియు సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు, కర్నూల్ సర్వజన వైద్యశాల రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచినటువంటి వైద్యశాల, దాదాపుగా రోజువారి ఓపి 3 వేలకు పైబడి ఉంటుంది, 15 వందల పడకల ఆసుపత్రి, 100 ఎకరాల్లో ఉన్నది. ఇలాంటి ఆసుపత్రికి ఉన్నదాధికారులు ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్లను నియమించకపోవడంపై తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. ఉద్యోగులు తక్కువ సంఖ్యలో ఉండడంతో ఉన్నవారిపై పని భారం ఎక్కువగా అయ్యిందని పలువురు ఉద్యోగస్తులు వాపోయారు, వెంటనే ఖాళీగా ఉన్న నాలుగు సీనియర్ అసిస్టెంట్లను నియమించేలాగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య ఆరోగ్యశాఖకు పెద్దపీట వేస్తూ పరిపాలన సజావుగా సాగుతుంటే క్షేత్రస్థాయిలో మాత్రం కొందరు అధికారులు దృష్టి సారించడం లేదని వీటి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, అదేవిధంగా కీలకమైన హెచ్ డి ఎస్ సీటును సీనియర్లకు కేటాయించాలని, ఈ విషయాలను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్తానని కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పిటి సాయి ప్రదీప్ తెలియజేశారు.

# ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**- ఎరువులు, విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు**



**కౌతాళం, జూలై15, ప్రభాతవార్త;** ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తన, ఎరువులను మాత్రమే విక్రయించాలని విజిలెన్స్ ఎస్ఐ టీం అధికారులు, ఇన్‌స్పెక్షన్ అధికారి సుదర్శన్‌రాజు, ఏడీఏ బాలవర్ధిరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం కౌతాళం, మండలంలోని విత్తన, ఎరువుల, పురుగు మందుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. దుకాణాల్లోని నిల్వలు, రికార్డులు, ధరల పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన చట్టం మరియు ఎఫ్‌సీఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించుకోవాలన్నారు. దుకాణాల వద్ద గోడౌన్ల వద్ద స్టాకు నిల్వలను ప్రతిరోజూ వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌతాళంలోని శ్రీ రాజరాజేశ్వరి ట్రేడర్స్ దుకాణంలో రూ.14.17 లక్షలు విలువ చేసే ఎరువులు నిలుపుదల చేసినట్లు చెప్పారు. అలాగే కౌతాళంలోని శివకిరణ్ ట్రేడర్స్ దుకాణంలో రూ.2.52 లక్షల విలువ చేసే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశామన్నారు. డీలర్లకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగమాంబవ్వ సన్నిధిలో టీడీపీ ఇన్‌చార్జి



**ఆలూరు, జూలై15, ప్రభాతవార్త;** మండలంలోని కమ్మరచేడు గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ అవధూత సద్గురు మంగమాంబ అమ్మవారి ఆరాధన మహోత్సవం సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ దర్శించుకున్నారు. అవ్వవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఐటీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

# జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు రూ.2వేల కోట్లు కేటాయించాలి



**గోనెగండ్ల,జూలై,15,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో పెండింగ్ ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రభుత్వం వెంటనే రూ.2వేల కోట్లను విడుదల చేయాలని జిల్లా జలసాధన సమితి కన్వీనర్ శేషాద్రిరెడ్డి,మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి,రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకన్న,వైస్ ప్రెసిడెంట్ కల్లూరి చంద్రశేఖర్‌రెడ్డి,రామకృష్ణా రెడ్డి, పందికోన రిజర్వాయర్ ఆయకట్టు సమితీ కన్వీనర్ కాశీవిశ్వనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పెండింగ్ ఉన్న ఆర్‌డీఎస్ కుడికాలువ, గుండ్రేవుల, వేదవతి, పందికొన రిజర్వాయర్ పనులు ఎళ్ల గడిచిన ఏ ప్రభుత్వం కూడా పూర్తి చేయడం లేదన్నారు.ఎన్నికల సమయంలో మాత్రం రైతులకు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టు పనులు చేపట్టడం లేదన్నారు.వత్తిడి తీకువచ్చినప్పుడు మాత్రం క ంటి తుడుపుచర్యగా ఏదో ప్రకటన చేయడం కాలయపన చేస్తున్నారని వారు ఆరోపించారు.దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.గాజులదిన్నె ప్రాజెక్టు కింద 25వేల ఎకరాల సాగు కావాల్సి ఉండగా కేవలం 10వేల ఎకరాలు మాత్రమే సాగు చేస్తున్నారని వారు తెలిపారు.ఈ పెండింగ్ ప్రాజెక్టు లు పూర్తి కావాలంటే రూ.2వేల కోట్లు అవసరం అవుతాయి, కావున ప్రభుత్వం ఆ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇందుకు గాను రైతులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమించాలని వారు కోరారు.వీటిని సాధించేందకు గాను జిల్లాలో జిల్లా జలసాధన సమితి ఏర్పడిందని రైతులలో చైతన్యం ని ంపేందుకుగాను ఈనెల 20వ తేదిన ఆదోనిలో జిల్లా రైతులతో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున రైతులు ఈ సదస్సుకు హాజరుకావాలని కోరారు. నాయకులు మురళినాయుడు,దొరబాబు,వాదాల శేఖర్‌రెడ్డి,చికెన్ రాజా, ఉపేంద్ర రైతులు పాల్గొన్నారు.

# యల్లమ్మవ్వ గంప జాతరలో పోలీస్ బందోబస్తు

**- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర ్శన ఏర్పాట్లు**



**ఆదోనిలీగల్, జూలై15, ప్రభాతవార్త;** ఆదోని పట్టణశివారులో కొలువై ఉన్న యల్లమ్మవ్వ ఆలయంలో మూడో మంగళవారం గంపజాతర సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా భక్తులకు తగిన ఏర్పాట్లు, సౌకర్యాలను కల్పించారు. శ్రీనివాస భవన్ నుంచి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ మీదుగా దుబ్బ గణపతి, వీరభద్రస్వామి ఆలయం, కోట ఆంజనేయస్వామి ఆలయం, చెరువుకట్ట, రణమండల వై జంక్షన్, దర్గా దగ్గర, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. ఆదోని డీయస్పీ హేమలత ఆదేశాల మేరకు వన్‌టౌన్, ట్రాఫిక్ సీఐలు శ్రీరామ్, గంటా సుబ్బారావులు ప్పటికప్పుడు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.

# వైఎస్సార్సీపీలో చేరిన 50 కుటుంబాలు

**- పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోనిలీగల్, జూలై15, ప్రభాతవార్త;** మండలంలోని పెద్దతుంబళం గ్రామం నుంచి దాదాపు 50 కుటుంబాలు స్వచ్ఛందంగా మంగళవారం వైఎస్సార్సీపీ పార్టీలో చేరాయి. హుసేన్‌పీరా, ఫిరోజ్, ఖాజా, జాఫర్, అన్వర్, బుడ్డా కాసీం, మహమ్మద్‌బాషా, ఖాదర్, ఫిరోజ్‌తో పాటు మరి కొంతమంది పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఆదోని వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వనంచారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా యువకులు ఏ పార్టీకి సంబంధం లేకుండా మన పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, అత్యాయాలను చూసి ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. తప్పుడు హామీలను ఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటుకు పూనుకోవాలన్నారు. తొందరలోనే జగనన్న రాజ్యం వస్తుందని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. పార్టీలోకి చేరిన వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు దేవా, నాయకులు మల్లారెడ్డి, కేశవరాయుడు, రహమాన్, ఫయాజ్, చిన్న ఈరన్న, బీమ, సాంబ, వీరంజి తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో విద్యుత్ విజిలెన్స్అధికారులు దాడులు

**- 60 కేసులు నమోదు - రూ.1లక్ష,20వేలు ఫైన్**



**గోనెగండ్ల,జూలై, 15,ప్రభాతవార్త:** గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో అక్రమ విద్యుత్ వాడుతున్న ఇండ్ల పై మంగళవారం విద్యుత్ విజిలెన్ ్స అధికారులు దాడులు నిర్వహించారు.ఈ దాడులు కర్నూలు విద్యుత్ విజిలెన్స్ విభాగం డీఈ ప్రదీప్ ఆధ్వర్యంలో గాసాయి.మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు ఐరన్‌బండ,హెచ్ కైరవాడి,కోడుమూరు గ్రామాలలో దాడులు నిర్వహించారు.60మంది అక్రమంగా విద్యుత్ చౌర్యంకు పాల్పడినట్లు వారు కేసులు నమోదు చేశారు.వారికి 1 లక్ష,20వేలు ఫైన్ విధించినట్లు విజిలెన్స్ డీఈ ప్రదీప్ తెలిపారు.అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఏడీఏ శోభన్‌ప్రసాద్, ఏఈ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్అధికారులు దాడులు

**: రూ.8లక్షల 20,879 విలువ చేసే మందులు సీజ్**



**గోనెగండ్ల, జూలై 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ఎరువుల దుకాణాలపై మంగళవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అందులో బాగంగా పీఎసిఎస్, కిసాన్‌మాల్, లక్ష్మినం ొసింహస్వామి ట్రెడర్ ్స షాపులపై ఆకస్మిక దాడులు చేశారు.రికార్డులను పరిశీలించారు. పీసీలు ఎన్ని మందులకు ఉన్నాయి. వాటినే అమ్ముతున్నారా లేక అనుమతి లేని మందులను విక్రయిస్తున్నారా అని తనిఖీ చేశారు.ఈ దాడులు కడప విజిలెన్స్ సీఐ వెంకట నారాయణ, ఒంగోలు ఏడీఏ రమేష్‌బాబు ఆధ్వర్యంలో సాగాయి.దాడులలో లక్ష్మినరసింహస్వామి టేడ్రర్స్ షాప్‌లో పీసీలను ఇన్‌క్లూడ్ చేయనందుకు గాను రూ.8లక్షల20వేల 879 విలువ చేసే మందులను సీజ్ చేశారు.వాటి అమ్మకాలను నిలిపివేశారు.రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని రైతులు కూడా అవసరమైన మేర మాత్రమే మందులను కోనుగోలు చేయాలని కోరారు.యూరియా నిల్వలు పూష్కలంగా ఉన్నాయని ఏపీ మార్క్‌ఫెడ్ దగ్గర 2500 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ,ఏవో హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవి పాఠశాలలో సీట్లు ఫుల్‌కేజీబీవి ఏస్ ఓ దివ్యభారతి

**హుళగుంద , జూలై15, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన హోళగుంద లోని కేజీబీవీ పాఠశాలలో ఆరో తరగతి సీట్లు ఫుల్ అయినట్లు ఎస్వో దివ్యభారతి అన్నారు ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఏప్రిల్ 25 ప్రారంభమైన ప్రవేశాలు ఆరవ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు 2025 2026 సంవత్సరానికి గాను సీట్లు ఫుల్ అయినట్లు వారు తెలిపారు

# ప్రభుత్వ అధికారులు పరస్పర సహకారంతో మండల అభివృద్ధికి కృషిచేయాలి

**– పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి**



**పగిడ్యాల, జూలై 15,ప్రభాతవార్త :**
ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిదులు పరస్పర సహకారంతో మండల అభివృద్ధి కోసం కృషి చేయాలనీ పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవా లన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు అధికారులు పరస్పర సహకారంతో అభివృద్ధికి పాటుపడా లన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలోవుంచుకుని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. డీలర్లు వినియోగదాలరుకు సక్రంగా నిత్యావసర వస్తులు పంపిణీ చేయడంలేదనీ, డీలర్లు ఇంటివద్దకు వచ్చి గతనెలలో తంబువేయించుకుని నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం లేదనీ కో ఆప ్షను సభ్యులు అస్లాం భాష, మండల ఉపాధ్యక్షు రాలు పల్లె అరుణమ్మ అన్నారు. తహాశీల్దార్ శివరాముడు విచారించి వారిపైన తగిన చర్యలు తీసుకుంటామనీ చెప్పారు. తహాశీల్దార్ కార్యా లయం సచివాలయం -1లోకి మారుస్తున్నట్లు తెలిసిందనీ, అలా మార్చినట్లైతే సచివాలయ సిబ్బంది ఇబ్బందికి గురవుతారనీ, కావున గ్రామ సభతీర్మాణం చేశామనీ మండల ఉపాధ్యక్షు రాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న అన్నారు.ఇటీవల జిల్లా కలెక్టర్ తహాశీల్దార్ కార్యా లయం సందర్శించి పరిస్థితిని చూసి కార్యాలయం సచివాలయంకు మార్చమనీ అదే శించారనీ, అందుకు సంబంధించిన జీవో వచ్చిం దనీ, తహాశీల్దార్ శివరాముడు తెలిపారు. మీరు ఎంత వరకు సచివాలయంలో ఉంటారో చెప్పాలనీ అన్నారు. ఒక సంవత్సరం అనంతర కార్యాలయం మరమత్తులుపూర్తికాగా మళ్లి మా కార్యాలయం వెళ్తామనీ తహాశీల్దార్ సమాధానం ఇచ్చారు. కో-ఆప్షన్ సభ్యులు అస్లాం పడమర ప్రాతకోట లోనిమైనార్టీ కాలనీలో బోరువెల్ నుండి నీటి సరఫరా కలర్‌లో వస్తున్నాయనీ తాగేందుకు కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారనీ వేరే బోరు నుండి నీటిని సరఫరాచేయాలనీ కోరారు. స్పందించి ఆర్‌డబ్ల్యూ జెఇ శివకుమార్ మాట్లా డుతూ సరఫరా అవుతున్న నీరు కలర్‌లో వస్తున్నా యని తెలిసి పరీక్షలు చేయించామనీ ప్రజలకు ఏలాంటి ప్రమాదం లేదనీ సమాధానం ఇచ్చారు. గ్రామంలో చూసినా కుక్కల బెడద ఎక్కువగా వుందనీ, కుక్కకాటుకు చాలామంది గురవుతు న్నారనీ ప్రాణాంతకంగా మారిని కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి భాస్కర్ మాట్లాడుతూ కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేసి కుక్కల శాతాన్ని తగ్గించవచ్చనీ సమాధానం ఇచ్చారు. ఎంఈఓ సుభాన్ మాట్లా డుతూ చదువులేకపోతే ప్రపంచమేలేదనీ, పిల్లలకు అధార్‌కార్డు వివరాలను నమోదు చేసేటప్పుడు పాఠశాలలో చేర్పించేటప్పుడు సక్రమంగా వివరాలు ఉన్నాయాలేదా చూసుకోవాలన్నాఉ. తల్లిదండ్రులు పాఠశాలకు తమ పిల్లలను పంపుతున్నాము ఉపాధ్యాయులు చూసుకుంటారనీ అనుకోరాదనీ, తల్లిద్రులు పాఠశాలకు వెళ్లి పర్యవేక్షించినట్లైతే ఉపాధ్యాయులలో బాధ్యత పెరుగుతుందన్నారు. నందికొట్కూరు ఎపిఎస్ఆర్‌టిసి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎంఎంభాష మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సుల సౌకర్యకం కలి ్పంచేందుకు ప్రణాళిక సిద్దం అవుతుందనీ, నందికొట్కూరు ఆర్‌టిసి డిపోనుండి తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌కు ప్రయాణికుల సౌకార్యార్థం బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం జరిగిందనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ మాట్లా డుతూ కలిసి కట్టుగా మండల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పనిచేయాలనీ ముఖ్యంగా ప్రజల ఆరోగ్యాల విషయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పారిశుధ్యక్రమాలపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక మైన దృష్టిసాధించాలనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ సూచించారు. తహాశీల్దార్ శివరాముడు, ఎంఈఓ -1, సుభాన్, ఎంఈఓ -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి, సిడిపిఓ మంగవల్లి, డిప్యూటీ ఎంపిడిఓ వీరన్నయాదవ్, డాక్టర్ అనిల్‌కుమార్, ట్రాన్స్‌కో ఎఈ క్రాంతికుమార్, ఏపిఓ మద్దిలేటి, ఎఓ మురళీదర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ శివకుమార్, సర్పంచ్‌లు పెరుమాళ్ళ శేషన్న, కూరాకుల రాజేశ్వరి, పిట్టల శేషమ్మ, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, శ్యామలమ్మ, ఎంపిటిసిలు పి.గోపాల్, ఎం.స్వాములు, ఎం.చంద్ర మోహన్, జయంతి కె.కళావతి, కోఆప ్షన్ సభ్యులు అస్లాం బాష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచనర్లు ప్రభుత్వంపై తిరుగుబాటు ఉద్యమం ఉద్ధృతం

**నంద్యాల, జూలై 15,ప్రభాతవార్తప్రతినిధి:**



రాష్ట్రంలో పదవీవిరమణ చేసిన పించనర్లు ప్రభుత్వంపై తిరుగుబాటు ఉద్యం ఉధృతం చేస్తామని పించనర్లు అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకత్వం పిలుపు మేరకు నంద్యాలలో తహాశీలుదారు కార్యాలయం పక్కన ఉన్న బియస్‌యన్‌యల్ కార్యాలయం ముందు మంగళవారము పెంచనుర్లు దర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు వందలాది మంది పించనర్లు దర్నా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్నాలో మన అల్ ఇండియా స్టేట్ గవర్నమెంటు పించనంరు ఫెడరేషన్ ఇచ్చినపిలుపు మేరకు డిమాండులు ప్రకటించారు. ఇటీవల కేంద్రప్రభుత్వం అర్థిక బిల్లుతో బాటుప్రవేశ పెట్టిన ́వేలిడేషన్ అమెండ్మెంటను రద్దు చేయాలనిడిమాండుచేశారు. ఈ సవరణ అమలులోకి వస్తే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు పించనర్లు మాత్రమే కాకా రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులుపించనర్లు కూడా నష్టపోయే అవకాశముఉందన్నారు. ఈ పైనాన్సు బిల్లును అమలు కాకుండా నిలువరించవలసిన అవసరము ఉందని అందుకు ఉద్యమమే శరణ్యం అని పేర్కొన్నారు. కేంద్రంలో 8వ పే కమీషన్ వెంటనే నియమించాలని ఏపి రాష్ట్రంలో 12వపే కమీసన్ నియమించి తక్షణమే ఐఆర్‌న ప్రకటించాలని డిమాండు చేశారు.పెండింగులో ఉన్న అన్ని బకాయిలు డిఅర్ బకాయిలుతక్షణమే చెల్లించాలన్నారు. ఉద్యోగపించనర్లకు కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 15 సంవత్సరాలుకు తగించాలన్నారు. పై డిమాండులో దేశ వ్యాప్త అమలు చేయాలిని ఈ దర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. రెండవ దశ సెప్టెంబరు 17 డిల్లీలో దర్నా డిమాండ్లు అమలు కాక పోతే సెప్టెంబరు 17న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేలాది మంది పించనర్లతో దర్నా చేపడుతామని చెప్పారు..

# కేజీబీవీలో సీట్లన్నీ భర్తీ

**– ప్రిన్సిపాల్ సునీత**

**దేవనకొండ, జూలై15, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన దేవనకొండలోని కస్తూర్బా గాంధీ గురుకువల విద్యాలయం (కేజీబీవీ)లో సీట్లన్నీ భర్తీ అయినట్లు ప్రిన్సిపాల్ సునీత మంగళవారం ప్రభాతవార్తకు తెలిపారు. పదో తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియెట్‌లో 40 సీట్లు భర్తీ చేశామన్నారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు దేవనకొండ కేజీబీవీ పాఠశలలో సీట్లన్నీ భర్తీ అయ్యాయన్నారు. సీట్లు ఖాళీ లేవని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

**నందికొట్కూరు, జూలై 15,ప్రభాతవార్త:**



పట్టణంలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంగళవారం లక్ష్మి ఫర్టి లెజర్స్ దుకాణాన్ని స్టేట్ విజిలెన్స్ అధికారి ఎఎంఈ ప్రసాద్, వ్యవసాయ సహాయ సంచాలకులు చిత్తూరు విజిలెన్స్‌సిఐ శ్రీనువాసులు తనిఖీ చేశారు. ప్రధానంగా రైతులకు కావలసిన యూరియా, డిఏపిని స్టాక్‌ను గిడ్డంగులలో పరిశీలించారు. రైతులు కోరిన యూరియాను ఇవ్వక పోతే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామన్నారు. 20 మెట్రిక్ టన్నులు 10-26-26 కాంప్లెక్స్‌రూ.6.88 లక్షలు విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేయడమైందని వారు తెలిపారు. తాము కొన్న ఎరువులకు తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలని వారు సూచించారు, అనంతరం మిడుతూరు మండల కేంద్రంలోని రెండు దుకాణాలను తనిఖీ చేశారు. నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.గిరీష్. మండల ఏవో పి.షేక్షావలి పాల్గొన్నారు.

# వైసిపి వారిపై ఎలాంటి దాడులు చేయలేదు- టిడిపి

**తుగ్గలి, జూలై 15, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని శబాష్‌పురం గ్రామంలోని వైసిపి వారిపై టిడిపి నాయకులు ఎలాంటి దాడులకు పాల్పడలేదని టిడిపి రాష్ట్ర నాయకులు బత్తిన వెంకట్రాముడు, మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు, స్తానిక టిడిపి నాయకులు ఆదినారాయణ, మోహన్, శ్రీరాములు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు బెల్ట్‌షాపుల విషయంపై జరిగిన సంఘటనను పార్టీలకు అంటగట్టడం సరికాదన్నారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగలేదని, అయితే ఈ సంఘటనను వైసిపి నాయకులు భూతద్దంలో పెట్టి పెద్దగా చూపించడం విడ్డూరంగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టిడిపి నాయకులపై కార్యకర్తలపై అక్రమ కసులు పెట్టి జైళ్ళలో వేయించినన ఘనత వైసిపి నాయకులదని, అలాంటి సంఘటనలను టిడిపి ప్రోత్సాహించదని వారు తెలిపారు. శభాష్‌పురం గ్రామానికి వైసిపి నాయకులు వెళ్ళకుండా ఎలాంటి విచారణ చేయకుండా వాస్తవాలు తెలుసుకోకుండా ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని పత్రికలలో ఎక్కేలా చేయడం మంచిదికాదన్నారు. ఎవరు ఊరు వదలలేదని అందరు గ్రామంలో ప్రశాంతంగా ఉన్నారని వారు తెలిపారు.

# ఆలూరులో నెలకొన్న మంచినీటి సమస్య అధికారులకు కనిపించదా..

**– ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన సీపీఎం నాయకులు**

**ఆలూరు, జూలై15, ప్రభాతవార్త;**




నియోజకవర్గకేంద్రమైన ఆలూరులో నెలకొన్న మంచినీటి సమస్య అధికారులు కనిపించడం లేదానని సీపీఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ సీనియర్ నాయకులు కె.పి.నారాయ ణస్వామి ప్రశ్నించారు. మంగళవారం సా ్థఇక ఎంపీడీఓ కార్యాలయం ముందు ప్రజలతో కలిసి ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడూత పట్టణంలోని సిద్దేశ్వర కాలనీ, బంగ్లా, కొట్టాల, ఇందిరానగర్, గాంధీనగర్ తదితర కాలనీల్లో 15 రోజులకొకసారి మంచినీరు వస్తున్నాయన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆలూరు పంచాయతీ కార్యదర్శి బాపురం రిజర్వాయర్‌కు నీరు లేవు మేమేం చేయాలని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడన్నారు. ప్రజలకు నీటి సరఫరా చేసేలా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన లకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మైనా, గోవర్ధన్, విటల్, షేకన్‌బీ, రాధమ్మ, గౌసియా, పరమేష్‌రెడ్డి, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

# హోరా హోరిగా కూరగాయల మార్కెట్ వేలం పాట

**ఆస్పరి, జూలై 15,ప్రభాతవార్త:**



మండలంలోని బిణిగేరి గ్రామంలో స్తానిక శ్రీఆంజనేయస్వామి దేవాలయం ఆవరణంలో సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో దినసరి కూరగాయల మార్కెట్ వేలం పాట హోరాహోరిగా సాగింది. ఈ వేలం పాటలో ఆరు మంది పోటీలో పాల్గొనగా చివరికి చెవుల వెంకట్రాముడు రూ.14 లక్షల 60వేలకు దక్కించుకున్నారు. డిఎల్‌పిఓ కార్యాలయం జూనియర్ అసి స్టెంట్ ఇంద్రాణి, పంచాయితీ కార్యదర్శిలు నబిరసూల్ మాట్లాడుతు పంచాయితీ తీర్మానం మేరకు గ్రామంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసం వేలం పాటలో వచ్చిన 50శాతం నగదును రూ.7లక్షల 30వేలు గ్రామ అభివృద్ధి కోసం పంచాయితీలో జమచేస్తామన్నారు. గతంలో కంటే ఈ ఏడాది గ్రామ పంచాయితీకి రూ.2లక్షల30వేలు అదనంగా ఆదాయం వచ్చిందని తెలిపారు. గ్రామ పంచాయితీ నిభంధనల మేరకే వేలం పాటను దక్కించుకున్న కాంట్రాక్టర్ నడుచుకోవాలన్నారు. ఎంపిటిసి లక్ష్మి, గ్రామ పెద్దలు భాస్కర్‌రెడ్డి, శ్వేతవాహన్‌రెడ్డి, శేషాద్రినాయుడు, నారాయణ, చిన్నారెడ్డి, నీళ్ళు వెంకటేష్, శ్రీనువాసులు, రామాంజిని,రంగస్వామి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం


**హాలహర్వి, జూలై15, ప్రభాతవార్త;**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వరలక్ష్మి మంగళవారం తెలిపారు. ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యఓతన సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి, తాగునీరు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని

# ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తన, ఎరువులను మాత్రమే విక్రయించాలి

**– సహాయ వ్యవసాయ సంచాలకులు కమలాపురం నరసింహారెడ్డి**

**గడివేముల, జూలై15, ప్రభాతవార్త;**



ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తన, ఎరువులను మాత్రమే విక్రయించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కమలాపురం నరసింహారెడ్డి, విజిలెన్స్ ఎస్ఐ అనంతపురం జి.గోపాలుడు, ఏఓ పవన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని విత్తన, ఎరువు, పురుగులమందుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. దుకాణాల్లోని నిల్వలు, రికార్డులు, ధరల పట్టికను పరిశీలించారు. విత్తన చట్టం మరియు ఎఫ్‌సీఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించుకోవాలన్నారు. దుకాణాల వద్ద గోడౌన్ల వద్ద స్టాకు నిల్వలను ప్రతిరోజూ వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. జయలక్ష్మి ఏజెన్సీస్, శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాలను తనిఖీ చేపట్టామన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కర్ణాటక మంత్రి

**మంత్రాలయం, జూలై15, ప్రభాతవార్త;**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి మంగళవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని మంగళహారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీంఠధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి మెమోంటో, ఫల, పుష్ప మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు.

# ఆరేకటిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

**– అధ్యక్షులు కళ్యాణకారి రానోజీరావ**
**– మంత్రాలయం తాలూకా ఆరేకటిక సంఘం నూతన కమిటీ ఎన్నిక**

**మంత్రాలయం, జూలై15, ప్రభాతవార్త;**



మంత్రాలయం నియోజకవర్గంలో ఆరేకటిక సంఘం సభ్యులు, సోదరుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రాలయం తాలూకా ఆరేకటిక సంఘం అధ్యక్షులు కళ్యాణకారి రానోజీరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రయివేట్ వసతిగృహంలో నూతనంగా మంత్రాలయం తాలూకా ఆరేకటిక సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. సంఘం గౌరవ సలహాదారులు రాంపురం కళళ్యణకారి సోమోజీరావు, గౌరవ అధ్యక్షులు కళ్యాణకారి నరసింహారావు, అధ్యక్షులు కళ్యాణకారి రానోజీరావు, ఉపాధ్యక్షులు కళ్యాణకారి భీమోజీరావు, కళ్యాణకారి భర్మోజీరావు, ప్రధాన కార్యదర్శి నిజంకారి బందోజీరావు, ఉప కార్యదర్శి కళ్యాణకారి నరేష్‌రావు, కోశాధికారి కళ్యాణకారి హుసేంజీరావు, కళ్యాణకారి ఖాసీంజీరావు, కళ్యాణకారి తులసీరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్ననరు. అలాగే కార్యవర్గ సభ్యులుగా కళ్యాణకారి సురేష్‌రావు, కళ్యాణకారి రవిరావు, చాకడోణ నిజంకారి రాఘవేంద్రరావు, అరగిద్ద ధర్మకారి ఈరన్న, కళ్యాణకారి ఈరన్న, కళ్యాణకారి హరి, కళ్యాణకారి సుందర్‌రావు, కళ్యాణకారి శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆరేకటిక సంఘానికి ప్రధాన మూలాలైన సభ్యులుగా కళ్యాణకారి చిన్న సురేష్, ఎరిగేర దోణకారి మహేష్, కె.భీమ, కళ్యాణకారి చిన్న భీమోజీలను ఎన్నుకున్ననరు. అనంతరం ఆరేకటిక కుల బంధువులు కమిటీ సభ్యులందరినీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆరేకటికె సంఘం సభ్యులు, కుల బంధువులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులను గుర్తించండి

**– తహసీల్దార్ రమాదేవి**

**మంత్రాలయం, జూలై15, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని చెట్నహళ్లి, కల్లుదేవకుంట గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులను గుర్తించాలని మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రభుత్వం జాతీయ రహదారి 167కు ఆనుకుని ఈ బైపాస్ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుమారు 7 కి.మీ. ఈ రోడ్డును నిర్మిస్తారన్నారు. ఈ రోడ్డు నిర్మాణంలో 30 మంది రైతులకు చెందిన ఆరు ఎకరాల భూములను రైతులు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మొదటగా రైతుల అభిప్రాయాన్ని తెలుసుకుంటామన్నారు. నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అశోక్, ఆర్‌ఐ జనార్ధన్, వీఆర్వో భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో సర్పంచ్, ఎంపీటీసీలు ఆగ్రహం

**– హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు**

**మద్దికెర, జూలై15, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మద్దికెరలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనితయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంపై మండలంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కనెక్షన్లకు డబ్బులు కట్టించుకుని ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదని, విద్యుత్‌శాఖ అధికారులు డబ్బులకు పని చేస్తున్నారని, మరమ్మతుల కోసం పిలవగా ఎంత ఇస్తావని ముందుగానే డిమాండ్ చేస్తున్నారని వారు వాపోయారు. హాజరుకాని నాలుగు శాఖ అధికారులపై కలెక్టర్‌కు నివేదిక రూపంలో ఫిర్యాదు చేస్తామని ఎంపీడీఓ కొండయ్య తెలిపారు. జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికిబదిలీలు సర్వసాధారణం

**వెలుగోడు, జూలై15,ప్రభాతవార్త**



ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని వేల్పనూరు వైద్యాధికారి జహీర్ వలి అన్నారు. వేల్పనూరు ప్రాథమిక అరోగ్య కేంద్రంలో గత కొన్న సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్ళిని ఉద్యోగులకు మంగళ వారం ఘనం సన్మానం చేశారు. ఈ బదిలీపై వెళ్ళిన వారి వైద్యురాలు శ్రీదేవి, ఎంపీహెచ్‌ఈఓ నరసింహులు, స్టాఫ్ నర్సులు నాగమ్మ, అనిత, ల్యాబ్ టెక్నిషియన్ శ్యాంసుందర్, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం వెంకటేశ్వరమ్మలు అన్నారు. వీరికి వైద్య సిబ్బంది పూలమాలలు వేసి శాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఒకేసారి ఏడు మంది బదిలీపై వెళ్ళడం తో అరోగ్యకేంద్రం కొరత ఏర్పడిందన్నారు. జిల్లా అధికారులు వెంటనే వారి స్థానం ఇతరులను భర్తీ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. సూపర్‌వైజర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న సన్నిదిలో పార్మర్ చీఫ్ ఎలక్షన్ కమీషనర్

**శ్రీశైలంప్రాజెక్టు, జులై15, ప్రభాతవార్త:**



శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను మంగళవారంనాడు పార్మర్ చీఫ్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్ మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు.వీరి వెంట నంద్యాల జిల్లా జేసి విష్ణుచరణ్ ఉన్నారు.వారికి ఆలయ రాజాగోపురం వద్ద శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు.అనంతరం ఆలయప్రవేశం చేసి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శిం చుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# ఓటర్ నమోదులో జాగ్రత్తలు పాటించాలి

**– ఎన్నికల అధికారి అజయ్‌కుమార్**

**హాలహర్వి, జూలై15, ప్రభాతవార్త;**



ఓటర్ నమోదు ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలని ఆలూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి అజయ్ కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన హాలహర్విలోని జిల్లా పరిషత్ పాఠశాలో బీఎల్‌వోలకు ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో బీఎల్‌వోలు పోలీసింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ నమోదులో పేర్లు మార్పులు చేర్పులు చేసే సమయంలో వ్యక్తి యొక్క ఆధార్‌కార్డు, వేలిముద్రలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. ఇంటి చిరునామా, ఫోటో తప్పనిసరి అని తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకుల ఓటర్ జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు తీసుకోవాలన్నారు. తహసీల్దార్‌లక్ష్మినారాయణ, వీఆర్వోలు రాఘవేంద్రస్వామి, లింగప్ప, వీరేష్, ఈరప్ప, తిప్పన్న, ఆయా గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు అందించి రైతులను కల్తీబారీ నుండి రక్షించండి:జిల్లా బిజేపి అద్యక్షులు మధు

**నంద్యాల, జూలై 15,ప్రభాతవార్తప్రతినిధి:**



ఖరీఫ్ సీజన్ అరంభమైన రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటు విత్తనాలు నాటుకునేందుకు విత్తనాల దుఖానాల చుట్టు తిరుగుతున్నాని వారి అవసరానలు అసరాగా చేసుకుని కల్తీనీ ఇవ్వకుండా నాణ్యమైన విత్తనాలు అందించి రైతులను రక్షించాలని జిల్లా బిజేపి అద్యక్షులు అబి రుచిమధు కోరారు. మంగళవారము జిల్లా కేంద్రమైన నంద్యాలో విత్తన శుద్ది కేంద్రాలను జిల్లా బిజేపి అద్యక్షలు అబిరుచిమదు సందర్శించారు. వితనాలు ప్యాకింగ్,విత్తంన నాణ్యత శుద్ది చేసిన తీరును ఇతర వాటిని అయన క్షుణంగా పరిశీలించారు అనంతరము అయన మాట్లాడుతూ దేశంలో నంద్యాల అంటేనే స్పీడ్ హబ్ అనే పేరు కొందరి వల్ల దేశంలో కల్తీవిత్తనాలు ఎక్కడ దొరికినా నంద్యాల మూలాలు దొరుకుతున్నాయి. కల్తీ విత్తనాలు అరికటట్టాని నంద్యాల జిల్లా మదు కోరారు. నంద్యాల నేషనల్ స్పీడు కార్పరేషన్‌లో అనువనువుని అయన పరిశీలించారు. అనంతరము అచార్య మేనేజరు మోహన్‌రాజు తో మాట్లాడి కొన్ని సూచనలు చేశారు. దేశ వ్యాప్తంగా ప్రదాని నరేంద్రమోడీ ఈ ఏడాది నకిలీ విత్తనాలు అరికట్టడం ,యూరియా పై ప్రత్యేక శ్రర్ద పెట్టారన్నారు. రైతులు బాగుంటేనే దేశంఅబివృద్ధి చెందుతుందని ప్రదాని పేర్కొన్నారని అన్నారు.అయితే ఇక్కడ కొందరి స్వార్థపరుల నకిలి విత్తనాలు తయారు చేస్తున్నారని అవేదన వ్యకంత చేశారు. దేశంలోనకిలీ ఎక్కడ దొరికిన మూలాలు నంద్యాల్లో దొరుకుతున్నాఅన్నారు. అదికారులు రైతులు నకిలీ విత్తనాలుఏ ప్రాంతాంలో విక్రయిస్తున్నఅదికారులకు చేరవేయాలని చెప్పారు. ముఖ్యంగా వ్యవ సాయ అదికారలు అన్ని పరిశ్రమలను తనికీలు చేయాలన్నారు. అలాగే రైతులు స్వల్ప వ్యవదిలో పంటు చేతదికి వచ్చే వాటిని సాగు చేయాలన్నారు. 60,70 రోజుల్లో వచ్చే కొత్తిమీర, సోరకాయబీరకాయ కాకర, చిక్కుడు దొండ పంటలు పండస్తే రైతులకు అదాయం వస్తుందన్నారు. అలాగేరైతులు ఎక్కువగా క్రిమిసంహారకి మందులు వాడకుండా సేంద్రీయ ఎరువులను వాడాలని చెప్పారు.

# సీనియర్ సహాయకులుగా పదవీవిరమణ చేసిన వెంకటేశ్వర్లుకు సన్మానం

**– సమాజిక సృహతో ప్రజలలో అవగాహన కల్పించేందుకు పనిచేయాలి**
**– సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన సన్మాన గ్రహీత**

**పగిడ్యాల, జూలై 15,ప్రభాతవార్త :**



పగిడ్యాల మండలం బీరవోలుకు చెందిన జి.వెంకటేశ్వర్లు అవుకు ఎస్ఆర్‌బిసి డివిజన్ -3లో సీనియర్ సహాయకులుగా పనిచేసి జూన్ 30వతేదీన పదవీవిరమణ చేసిన సందర్భాన్ని పురష్కరించుకుని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ పి.సుభాన్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ జి.వెంకటేశ్వర్లు శ్రీశైలం నీటిముంపు నిరుదో ్యగులకు జిఓ 98ప్రకారం ఇంటికొక ఉద్యోగ అవకాశం కల్పించాలనీ కోరుతూ ఉద్యమించి కీలకపాత్రపోషించి ఉద్యోగం సంపాధించారన్నారు. అతిత ్క్కువ కాలంలో జూనియర్ అసిస్టెంటుగా ఉద్యోగంలోచేరి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపొంది పదవీ విరణ పొందారన్నారు. సమాజిక సృహకలిగిన వెంకటేశ్వర్లు ఉద్యమకారుడిగా కవిగా రచయితగా పాత్రి కేయుడిగా పనిచేసి అందరి మన్ననలు చూరగొన్నారన్నారు. ఎంఈఓ సుభాన్ మాట్లాడుతూ సమస్యకు స్పందించే వ్యక్తి ఒక రోజు బాల్య వివాహం జరుగుతుంటే నివారించేందకు జిల్లా కలెక్టర్‌కు ఫోన్ బాల్యవివాహం జరుగకుండా వెంకటేశ్వర్లు చేశారన్నారు. సీనియర్ పాత్రికేయుడు పక్కీరయ్య మాట్లా డుతూ గుంపుల వెంకటేశ్వర్లు అంటేనే నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు వుందన్నారు. ఆయన ఒక బ్రాండు అని పక్కీరయ్య అన్నారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మల్లేశ్వరి మాట్లా డుతూ మహిళలను అమ్మా అనీ పిలిచే వ్యక్తి వెంకటేశ్వర్లు అన్నారు. ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న వెంకటేశ్వర్లు సుఖసంతోషాలతో ఆయుఆరోగ్యాలతో శేషజీవితం సాపిగా కొనసాగాలనీ దేవుని కోరుతున్నామన్నారు. సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. తహాశీల్దార్ శివరాముడు, సిడిపిఓ మంగవల్లి, ఎపిఓ మద్దిలేటి, డాక్టర్ అనిల్ కుమార్, ఎంఈఓ -2, మురళీమోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పల్లె అరుణమ్మ, పల్లె సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు మండల స్థాయి అధికారలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 17న దేవనకొండ కూరగాయల మార్కెట్ వేలం పాటలు

**– వేలం పాట నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి – పంచాయతీ కార్యదర్శి రఫీ**

**దేవనకొండ, జూలై15, ప్రభాతవార్త;**

ఈనెల 17వ తేదీన మండలకేంద్రమైన దేవనకొండలోని కూరగాయల మార్కెట్‌కు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవనకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి రఫీ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనే వారు రూ.5 లక్షలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయిలు కలిగి ఉండరాదన్నారు. వేలంలో ఆస్తిలేని వారు, చెవిటి, మూగ వారు గుడ్డివారు పాల్గొనరాదన్నారు. ఆస్తి (సాల్వెన్సీ) సర్టిఫికెట్ 2025-26 సంవత్సరానికి చెందినదై ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడే వేలంపాటలో పాల్గొనాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

# నేడు వెల్దుర్తిలో వైకాపా విస్తృతసాయి సమావేశం

**– ఈ సమావేశానికి హాజరుకానున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి..**

**వెల్దుర్తి, జులై15, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వెల్దుర్తి (ప్రభుత్వఆసుపత్రి ప్రక్కన) ఉన్న వైకాపా కార్యాలయంలో ఈనెల16న బుధవారం వెల్దుర్తి మండల వైకాపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమానికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కమిటీల సభ్యులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

